TG/TEL/25/A3731

# నిజం
దృష్టి తెలుగు న్యూస్

WANTED
రిపోర్టర్లు కావలెను
నిజం దృష్టి తెలుగు న్యూస్
దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లోని అన్ని జిల్లా కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
ఆయా జిల్లాల్లోని రాజకీయాలు, ఇతర అంశాలపై లోతైన విశ్లేషణలు రాయగల సామర్థ్యం ఉండాలి, అనుభవం గల వారికి ప్రాధాన్యత ఇవ్వబడును.
సెల్: 9247842354

హైదరాబాద్ ఎడిటర్: వరుదు సుజాత సంపుటి:-1 సంచిక:-210 పేజీలు:-4 సోమవారం 13-07-2026

SIMULTANEOUSLY PRINTED AT ADHILABAD I HYDERABAD |NALGONDA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | WARANGAL | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ANANTAPUR | GUNTUR| KADAPA | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM

## ఇరాన్ లో కీలక పరిణామం

మొజ్తబా ఖమేనీ ప్రజల ముందుకు వచ్చేందుకు ముహూర్తం ఖరారు

- వచ్చే వారం తొలిసారి ప్రజల ముందుకు రానున్న ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ
- టెహ్రాన్‌లో జులై 23న జరగనున్న తండ్రి స్మారక సభలో పాల్గొననున్నట్లు అధికారిక ప్రకటన
- ఫిబ్రవరి 28న జరిగిన దాడి తర్వాత భద్రతా కారణాలతో అజ్ఞాతంలో మొజ్తబా
- తన తండ్రి మరణానికి ప్రతీకారం తీర్చుకుంటానని ఇటీవల మొజ్తబా శపథం
- ఆయన రాక, ఇవ్వబోయే సందేశంపై అంతర్జాతీయంగా తీవ్ర ఆసక్తి




ఇరాన్ కొత్త సుప్రీం లీడర్ మొజ్తబా ఖమేనీ ఎట్టకేలకు ప్రజల ముందుకు రానున్నారు. తన తండ్రి, దివంగత సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ స్మారకార్థం జులై 23న టెహ్రాన్‌లో నిర్వహించనున్న కార్యక్రమంలో ఆయన పాల్గొంటారని - మిగతా 2 లో

## హర్మూజ్ జలసంధిలో నౌకపై ఇరాన్ దాడి

- ★10 మంది భారతీయులు సేఫ్, ఒకరి గల్లంతు!
- ★హర్మూజ్ జలసంధిలో వాణిజ్య నౌకపై ఇరాన్ దాడి
- ★నౌకలోని 11 మంది భారతీయుల్లో 10 మంది సురక్షితం, ఒకరు గల్లంతు
- ★గల్లంతయిన భారతీయుడి కోసం గాలింపు చర్యలు ముమ్మరం
- ★ఈ ఘటనను తీవ్రంగా ఖండించిన భారత ప్రభుత్వం

ఉద్రిక్తతలు తగ్గించి, శాంతిని నెలకొల్పాలని భారత్ పిలుపు



పశ్చిమాసియాలో మరోసారి ఉద్రిక్తతలు భగ్గుమన్నాయి. ఒమన్ తీరంలోని హోర్ముజ్ జలసంధిలో సైప్రస్ జెండాతో ప్రయాణిస్తున్న జీఎఫ్ఎస్ గెలాక్సీ అనే వాణిజ్య నౌకపై ఇరాన్ దాడి చేసింది. ఈ ఘటనలో నౌకలో ఉన్న 11 మంది భారత - మిగతా 2 లో


# సీఎం రేవంత్‌పై లైవ్ డిబెట్‌లో అనుచిత వ్యాఖ్యలు

- వైసీపీ నేతను అరెస్టు చేసిన తెలంగాణ పోలీసులు!
- వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్‌ను తెలంగాణ పోలీసుల అరెస్టు చేశారు
- తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు
- చేసిన నేపథ్యంలో ఏపీలోని నల్లపాడు వచ్చిన అధికారులు
- స్థానిక పోలీస్ స్టేషన్‌కు సమాచారమిచ్చి నాగార్జున యాదవ్‌ను అదుపులోకి తీసుకున్నారు
- నేపథ్యంలో అతనిపై తెలంగాణ వ్యాప్తంగా కేసులు నమోదయ్యాయి.




తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన కారణంగా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ అరెస్టు అయ్యాడు. ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు జిల్లా నల్లపాడు సమీపంలోని ఆయన

## నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదు



- నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్ రావు ఆగ్రహం
- దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్
- కాళేశ్వరంపై రేవంత్‌రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా

మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల నీటి విడుదలపై సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై మాజీ మంత్రి హరీశ్?రావు ఘాటుగా స్పందించారు. - మిగతా 2 లో

## పైసా కొట్టు, డైలాగ్ పట్టు



- ప్రకాశ్ రాజ్ వీడియో పోస్ట్ కు బండ్ల గణేశ్ కౌంటర్
- నటుడు ప్రకాశ్ రాజ్‌పై విరుచుకుపడ్డ నిర్మాత బండ్ల గణేశ్
- ప్రజల మనసు గెలవాలంటే స్క్రిప్ట్ కాదు, నిజాయతీ కావాలంటూ చురక
- సినిమా డైలాగుల్లా మాట్లాడొద్దని ప్రకాశ్ రాజ్‌కు హితవు
- సోషల్ మీడియా వేదికగా మాటల పోరు

నటుడు ప్రకాశ్ రాజ్‌పై సినీ నిర్మాత బండ్ల గణేశ్ సోషల్ మీడియా వేదికగా కౌంటర్ ఇచ్చారు. తనపై విమర్శలకు ప్రకాశ్ రాజ్ ఇవాళ ఒక - మిగతా 2 లో

## కళ్ల ముందే ఘోరం

వియత్నాం బోటు ప్రమాదంపై ప్రత్యక్ష సాక్షుల కథనం



- వియత్నాంలో ఘోర బోటు ప్రమాదం.. 15 మంది భారతీయుల మృతి
- ఫోటోలు తీసుకుంటుండగా ఒక్కసారిగా బోల్తా పడ్డ స్పీడ్‌బోట్
- పెద్ద కెరటం వల్లే ప్రమాదం జరిగిందన్న ప్రత్యక్ష సాక్షులు
- మృతుల్లో ఏపీ, తమిళనాడు, కేరళ వాసులు
- మృతదేహాల తరలింపునకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల చర్యలు

వియత్నాంలో జరిగిన ఘోర పడవ ప్రమాదంలో 15 మంది భారతీయులు ప్రాణాలు కోల్పోయారు. ఈ విషాదం నుంచి ప్రాణాలతో బయటపడిన వారు ఆ - మిగతా 2 లో

## పంజాబ్ కాంగ్రెస్‌లో ముదిరిన సంక్షోభం

పీసీసీ చీఫ్ మార్పుపై చన్నీ వర్గం పట్టు!



- ⌘పీసీసీ చీఫ్ వారింగ్‌ను తొలగించాలని చన్నీ వర్గం పట్టు
- ⌘ఏఐసీసీ ఇన్‌ఛార్జ్ బఘేల్‌తో అసమ్మతి నేతల రహస్య భేటీ
- ⌘'స్లీపర్ సెల్స్' అంటూ సొంత నేతలపై వారింగ్ ఆరోపణలు
- ⌘ఎన్నికల ముందు అధిష్ఠానానికి పెరిగిన తలనొప్పి

2027 అసెంబ్లీ ఎన్నికలే లక్ష్యంగా సిద్ధమవుతున్న పంజాబ్ కాంగ్రెస్‌లో అంతర్గత కుమ్ములాటలు - మిగతా 2 లో

# విద్యార్థులకు సీఎం విజయ్ సత్కారం
# టీవీకే ఆధ్వర్యంలో విద్యా పురస్కారాలు

- టీవీకే పార్టీ ఆధ్వర్యంలో విద్యా పురస్కారాల ప్రదానం
- 10, 12వ తరగతి టాపర్లను సత్కరించనున్న సీఎం విజయ్
- ప్రతి నియోజకవర్గంలోని ముగ్గురు టాపర్లకు బంగారు పతకాలు
- ముఖ్యమంత్రి అయ్యాక తొలిసారిగా కార్యక్రమం నిర్వహణ
- ఇది ప్రభుత్వ కార్యక్రమం కాదని, పార్టీదేనని స్పష్టత




తమిళగ వెట్రి కజగం (టీవీకే) పార్టీ అధినేత, ముఖ్యమంత్రి సి. జోసెఫ్ విజయ్ తన పార్టీ ఆధ్వర్యంలో ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించే విద్యా పురస్కారాల ప్రదానోత్సవ కార్యక్రమాన్ని ఈ ఏడాది కూడా కొనసాగించనున్నారు. 10, 12వ తరగతి స్టేట్ బోర్డ్ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులను ఆయన స్వయంగా సత్కరించనున్నారు. ఈ నెలాఖరున లేదా ఆగస్టు మొదటి వారంలో చెన్నై వేదికగా ఈ భారీ

## పవన్ కల్యాణ్ ఆరోగ్యంపై ప్రకటన విడుదల చేసిన ముంబై ఆసుపత్రి




- ❖డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ఆరోగ్యంపై ముంబై ఆసుపత్రి అధికారిక బులెటిన్
- ❖కుడి భుజానికి విజయవంతంగా ఆర్థ్రోస్కోపిక్ సర్జరీ పూర్తి
- ❖ప్రస్తుతం ఆరోగ్యం నిలకడగా ఉందని, వేగంగా కోలుకుంటున్నారని వెల్లడి
- ❖పూర్తిగా కోలుకుని భుజం సాధారణ స్థితికి రావడానికి 4 నెలల సమయం
- ❖ప్రముఖ వైద్యుడు డాక్టర్ దిన్‌షా పర్దివాలా ఆధ్వర్యంలో శస్త్రచికిత్స

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి, జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై ముంబైలోని - మిగతా 2 లో

## వియత్నాం బోటు ప్రమాదం

మృతదేహాల తరలింపు వేగవంతం చేయాలని సీఎం చంద్రబాబు ఆదేశం



- ★వియత్నాం బోటు ప్రమాదంలో ముగ్గురు ఏపీ వాసుల మృతి
- ★క్షతగాత్రుడి ఆరోగ్య పరిస్థితి నిలకడగా ఉందని వెల్లడి
- ★మృతుల తరలింపునకు భారత రాయబార కార్యాలయం ఏజెన్సీ ఏర్పాటు
- ★సహాయక చర్యలను పర్యవేక్షిస్తున్న మంత్రులు లోకేశ్, అనిత, ఆర్టీజీఎస్

వియత్నాంలో జరిగిన ఘోర పడవ ప్రమాదంలో మరణించిన ఆంధ్రప్రదేశ్‌కు చెందిన - మిగతా 2 లో

# పవన్ రెండో భుజానికి కూడా సమస్య ఉందని వైద్యులు చెప్పారు

- ముంబై ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌ను పరామర్శించిన సీఎం చంద్రబాబు
- భుజానికి మూడున్నర గంటల పాటు ఆపరేషన్ జరిగిందని వెల్లడి
- పవన్‌కు మూడు వారాల పూర్తి విశ్రాంతి అవసరమని వైద్యులు సూచించారు
- ప్రజల మధ్యలో ఉన్నప్పుడు ఒత్తిడి కారణంగానే పవన్‌కు గాయమైందని వెల్లడి




ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌కు ముంబైలోని కోకిలాబెన్ ఆసుపత్రిలో భుజానికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగిందని ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. ఆదివారం ఆయన ముంబై వెళ్లి ఆసుపత్రిలో పవన్ కల్యాణ్‌ను పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ పవన్ ఆరోగ్య పరిస్థితిని, వైద్యుల సూచనలను వివరించారు.

అభిమానుల తాకిడి వల్లే సమస్య

పవన్ కల్యాణ్ ఎప్పుడూ ప్రజల సేవలోనే ఉంటారని, వారి మధ్యకు వెళ్లినప్పుడు తనను తాను మరిచిపోతారని చంద్రబాబు అన్నారు. "పవన్ ఎక్కడికి వెళ్లినా పెద్ద సంఖ్యలో జనం వస్తారు. ఆ సమయంలో తోపులాట, ఒత్తిడి సర్వసాధారణం. ఈ ఒత్తిడి కారణంగానే ఆయన భుజానికి సమస్య వచ్చింది. ఇది ఈరోజు

## ఈ నెల 14న విశాఖకు వెళ్లనున్న జగన్



- బోటు ప్రమాదంలో గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలకు పరామర్శ
- ప్రభుత్వ వైఫల్యంపై తీవ్రస్థాయిలో మండిపడ్డ వైసీపీ నేతలు
- సీఎం, డిప్యూటీ సీఎం మౌనంపై వైసీపీ విమర్శలు
- ప్రమాదం నుంచి బయటపడిన మత్స్యకారుడితోనూ జగన్ భేటీ

వైసీపీ అధినేత జగన్ విశాఖపట్నంలో పర్యటించనున్నారు. ఇటీవల సముద్రంలో - మిగతా 2 లో

# ఈ నెల 14న విశాఖకు వెళ్లనున్న జగన్

మొదటిపేజీ తరువాయి – జరిగిన పడవ ప్రమాదంలో గల్లంతైన ఆరుగురు మత్స్యకారుల కుటుంబాలను ఆయన పరామర్శించనున్నారు. ఈ నెల 14వ తేదీన జగన్ పర్యటన ఖరారైంది. ఈ పర్యటన వివరాలను వైసీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు కేకే రాజు ఆదివారం వెల్లడించారు. జూలై 14న ఉదయం 10:30 గంటలకు జగన్ విశాఖపట్నం విమానాశ్రయానికి చేరుకుంటారని, అక్కడి నుంచి నేరుగా దక్షిణ నియోజకవర్గంలోని జబ్బరుపేటకు వెళ్లి గల్లంతైన మత్స్యకారుల కుటుంబాలను ఓదార్చుతారని తెలిపారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన కరి చిన్నాతో పాటు అతని కుటుంబ సభ్యులతోనూ జగన్ మాట్లాడతారని చెప్పారు. ఈ సందర్భంగా కేకే రాజు రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. తీరానికి కేవలం 8 నాటికల్ మైళ్ల దూరంలో ప్రమాదం జరిగినా, సహాయక బృందాలు ఘటనా స్థలానికి చేరడానికి 20 గంటల సమయం పట్టిందని ఆరోపించారు. కోస్ట్ గార్డ్, నేవీ, మెరైన్ పోలీసు, మత్స్య, రెవెన్యూ శాఖల మధ్య సమన్వయ లోపం కారణంగానే ఆరుగురు మత్స్యకారులు గల్లంతయ్యారని అన్నారు. గల్లంతైన వారి ఆచూకీ లభించకముందే రెస్క్యూ ఆపరేషన్‌ను నిలిపివేయడాన్ని ఆయన తప్పుబట్టారు. జిల్లాకు చెందిన హోం మంత్రి అనిత బాధితులను పరామర్శించకపోవడం దారుణమన్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రులు లోకేశ్, అచ్చెన్నాయుడు ఈ విషాదంపై మౌనంగా ఉన్నారంటూ విమర్శించారు. జూలై 4న గంగవరం తీరానికి 10 నాటికల్ మైళ్ల దూరంలో ఏడుగురు మత్స్యకారులతో వెళ్లిన మర పడవ బోల్తా పడిన విషయం తెలిసిందే. వీరిలో ఒకరు ప్రాణాలతో బయటపడగా, ఆరుగురి ఆచూకీ లభించలేదు. నాలుగు రోజుల పాటు నేవీ, కోస్ట్ గార్డ్ గాలింపు చర్యలు చేపట్టినా ఫలితం లేకపోవడంతో ఆపరేషన్‌ను నిలిపివేశారు. రాష్ట్ర ప్రభుత్వం గల్లంతైన వారి కుటుంబాలకు రూ. 10 లక్షల చొప్పున పరిహారం ప్రకటించింది.ద

# పైసా కొట్టు, డైలాగ్ పట్టు

మొదటిపేజీ తరువాయి – వీడియో పోస్ట్ చేశారు. దీనిపై బండ్ల గణేశ్ తనదైన శైలిలో స్పందించారు. ప్రకాశ్ రాజ్ వ్యాఖ్యల్లో నిజాయతీ లేదని, అవి ఎవరో రాసిచ్చిన స్క్రిప్ట్ లా ఉన్నాయని ఎద్దేవా చేశారు. వివరాల్లోకి వెళితే.. "ప్రశ్నించే గొంతుల మీద తప్పుడు ప్రచారం చేస్తున్న వాళ్ళకి నా సమాధానం" అంటూ ప్రకాశ్ రాజ్ నేడు ఓ వీడియోను ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశారు. తనపై వస్తున్న విమర్శలు, తప్పుడు ప్రచారాలపై ఆయన ఆ వీడియోలో స్పందించారు. ఈ పోస్టుపై బండ్ల గణేశ్ ఘాటుగా స్పందించారు. ప్రకాశ్ రాజ్‌ను ఉద్దేశిస్తూ, "ఎవరితోనో ట్వీట్ రాయించుకుని వచ్చి పోస్ట్ చేయడం కాదు. మాట్లాడటం అంటే సినిమాల్లో రాసిచ్చిన డైలాగ్‌ను తెలుగు డబ్బింగ్ చెప్పినట్టుగా కాదు. ప్రజలతో మాట్లాడే మాట హృదయం నుంచి రావాలి. అప్పుడే ప్రజలు నమ్ముతారు. ప్రజల మనసు గెలవాలంటే స్క్రిప్ట్ కాదు... నిజాయతీ కావాలి, తమ్ముడూ!" అని వ్యాఖ్యానించారు. అంతటితో ఆగకుండా, "పైసా కొట్టు... డైలాగ్ పట్టు! ప్రకాశ్ రాయ్ అలియాస్ ప్రకాశ్ రాజ్, ఫ్రమ్: కర్ణాటక" అంటూ మరో వ్యంగ్యాస్త్రం సంధించారు.

# ఇరాన్ లో కీలక పరిణామం

మొదటిపేజీ తరువాయి – అధికారిక వర్గాలు వెల్లడించాయి. సుప్రీం లీడర్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొజ్తబా బహిరంగంగా కనిపించనుండటం ఇదే తొలిసారి కావడంతో ఈ పరిణామంపై ప్రపంచవ్యాప్తంగా తీవ్ర ఆసక్తి నెలకొంది. టెహ్రాన్‌లో సాయంత్రం 5 గంటల నుంచి 7 గంటల మధ్య జరిగే ఈ కార్యక్రమానికి దేశంలోని కీలక నేతలు హాజరుకానున్నారు. ఈ ఏడాది ఫిబ్రవరి 28న అమెరికా–ఇజ్రాయెల్ సంయుక్తంగా జరిపిన వైమానిక దాడిలో అయతుల్లా అలీ ఖమేనీ మరణించిన విషయం తెలిసిందే. ఈ సంఘటన తర్వాత ఇరాన్–అమెరికా మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. తండ్రి మరణానంతరం మొజ్తబా ఖమేనీని ఇరాన్ కొత్త సుప్రీం లీడర్‌గా ప్రకటించారు. అయితే, అప్పటి నుంచి ఆయన అజ్ఞాతంలోనే ఉన్నారు. భద్రతా కారణాల రీత్యా ఆయన బయటకు రావడం లేదని అధికారులు తెలిపారు. ఇజ్రాయెల్ నుంచి హత్యకు గురయ్యే ప్రమాదం ఉందన్న ఆందోళనల నేపథ్యంలో ఆయన తన తండ్రి, భార్య అంత్యక్రియలకు సైతం హాజరుకాలేదు. ఇదే సమయంలో మొజ్తబా ఆరోగ్యంపై కూడా తీవ్రస్థాయిలో ఊహాగానాలు వ్యాపించాయి. ఫిబ్రవరి 28 దాడిలో ఆయన గాయపడ్డారని, చికిత్స తీసుకుంటున్నారని వార్తలు వచ్చాయి. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సైతం ఆయన ఆరోగ్యంపై సందేహాలు వ్యక్తం చేశారు. దాడుల్లో ఆయన ముఖం రూపురేఖలు మారిపోయి ఉండొచ్చని అన్నారు. అయితే, ఈ వాదనలను ఇరాన్ ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. మొజ్తబా సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నారని స్పష్టం చేస్తూ, ఇరానియన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ (×=+జ) ఇటీవల ఆయన కొత్త ఫోటోను కూడా విడుదల చేసింది. ఇలాంటి ఉద్రిక్త పరిస్థితుల నడుమ, మొజ్తబా ఇటీవల సోషల్ మీడియా వేదికగా ఒక కీలక ప్రకటన చేశారు. తన తండ్రి మరణానికి కచ్చితంగా ప్రతీకారం తీర్చుకుంటానని ఆయన శపథం చేశారు. ఈ ప్రకటన తర్వాత గల్ఫ్ ప్రాంతంలో ఉద్రిక్తతలు మరింత పెరిగాయి. ఈ నేపథ్యంలో, మొజ్తబా తొలిసారి బహిరంగంగా కనిపించనుండటం ప్రాధాన్యత సంతరించుకుంది. ఆయన నిజంగా ఈ కార్యక్రమానికి హాజరవుతారా? వస్తే తన ప్రసంగంలో ప్రతీకారంపై ఎలాంటి సందేశం ఇస్తారు? అనే అంశాలపై అంతర్జాతీయంగా తీవ్ర ఉత్కంఠ నెలకొంది.

# హార్మ్యూజ్ జలసంధిలో నౌకపై ఇరాన్ దాడి

మొదటిపేజీ తరువాయి – సిబ్బందిలో ఒకరు గల్లంతయ్యారని, మిగిలిన 10 మందిని సురక్షితంగా కాపాడామని భారత విదేశాంగ శాఖ ధృవీకరించింది. దాడి తర్వాత నౌకలో మంటలు చెలరేగి భారీగా దెబ్బతినడంతో సిబ్బంది ప్రాణాలతో బయటపడేందుకు నౌకను విడిచిపెట్టినట్లు తెలుస్తోంది. ఈ దాడిని భారత ప్రభుత్వం తీవ్రంగా ఖండించింది. "ఒమన్ తీరంలో జీఎఫ్ఎస్ గెలాక్సీ వాణిజ్య నౌకపై జరిగిన దాడిని ఖండిస్తున్నాం. నౌకలోని 11 మంది భారతీయులలో 10 మందిని రక్షించగా, ఒకరు గల్లంతయ్యారు" అని విదేశాంగ శాఖ ఒక ప్రకటనలో పేర్కొంది. గల్లంతైన భారతీయుడి కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయని, ఒమన్‌లోని భారత రాయబార కార్యాలయం అక్కడి అధికారులతో నిరంతరం సమన్వయం చేసుకుంటోందని తెలిపింది. ఈ ప్రాంతంలో వాణిజ్య నౌకలపై జరుగుతున్న దాడులు ఆందోళనకరమని, ఉద్రిక్తతలను తక్షణమే తగ్గించాలని భారత్ పిలుపునిచ్చింది. ప్రాంతంలో శాంతి, స్థిరత్వం కోసం జరుగుతున్న చర్చలను ముగించి, దౌత్యపరమైన పరిష్కారం కనుగొనాలని భారత్ సూచించింది. అంతర్జాతీయ చట్టాల ప్రకారం వాణిజ్య నౌకలు, పౌర మౌలిక సదుపాయాలను లక్ష్యంగా చేసుకోరాదని, అంతర్జాతీయ జలాల్లో స్వేచ్ఛాయుత వాణిజ్యం, రవాణాకు ఎలాంటి ఆటంకాలు ఉండరాదని స్పష్టం చేసింది. మరోవైపు నౌక అనధికార మార్గంలో ప్రయాణించడం వల్లే దారి మళ్లించే చర్యగా దాడి చేశామని ఇరాన్ తన చర్యను సమర్థించుకుంది. ఈ ఘటన తర్వాత హోర్ముజ్ జలసంధిని మూసివేస్తున్నట్లు ఇరాన్ ప్రకటించింది. దీనికి ప్రతిస్పందనగా, అమెరికా ఇరాన్‌పై కొత్తగా మూడుసార్లు దాడులు ప్రారంభించింది. నౌకపై దాడి తర్వాత ఒక సిబ్బంది గల్లంతైనట్లు, నౌక ప్రయాణాన్ని కొనసాగించలేని విధంగా దెబ్బతిన్నట్లు యూఎస్ సెంట్రల్ కమాండ్ ధ్రువీకరించింది. "ఇప్పటికే పలు దాడులకు పాల్పడిన ఇరాన్‌కు మరో అవకాశం ఇచ్చినా నిబంధనలను ఉల్లంఘించింది. అందుకే, పౌర నావికులపై దాడి చేసే ఇరాన్ సామర్థ్యాన్ని దెబ్బతీసేలా భారీ మూల్యం చెల్లించేలా చేస్తున్నాం" అని యూఎస్ సెంట్రల్ కమాండ్ హెచ్చరించింది. ఇరాన్, ఒమన్ విదేశాంగ మంత్రులు సమావేశమైన మరుసటి రోజే ఈ దాడి జరగడం, ఇరుపక్షాల మధ్య దాడులు, ప్రతిదాడులు పెరగడం మధ్యప్రాచ్యంలో శాంతి ప్రయత్నాలకు పెద్ద ఎదురుదెబ్బగా మారింది.

# పంజాబ్ కాంగ్రెస్‌లో ముదిరిన సంక్షోభం

మొదటిపేజీ తరువాయి – తారస్థాయికి చేరాయి. పీసీసీ అధ్యక్షుడు అమ్రీందర్ సింగ్ రాజా వారింగ్‌ను పదవి నుంచి తొలగించాలంటూ మాజీ ముఖ్యమంత్రి చరణ్‌జీత్ సింగ్ చన్నీ వర్గం పట్టుబట్టడంతో పార్టీలో సంక్షోభం ముదిరింది. ఈ విషయంపై చర్చించేందుకు శనివారం ఏఐసీసీ పంజాబ్ ఇన్‌ఛార్జ్ భూపేష్ బఘేల్‌తో చన్నీ వర్గం నేతలు రహస్యంగా భేటీ అయ్యారు. అయితే, పీసీసీ చీఫ్ మార్పు విషయంలో ఎలాంటి హామీ లభించకపోవడంతో ఈ సమావేశం అసంపూర్తిగా ముగిసింది. చండీగఢ్‌లో సీనియర్ ఎమ్మెల్యే రాణా గుర్జీత్ సింగ్ నివాసంలో ఈ కీలక సమావేశం జరిగింది. దాదాపు రెండు గంటల పాటు సాగిన ఈ భేటీలో చన్నీతో పాటు ప్రతిపక్ష నేత ప్రతాప్ సింగ్ బాజ్వా, మాజీ ఉప ముఖ్యమంత్రి సుఖ్‌జీందర్ సింగ్ రంధావా సహా పలువురు మాజీ మంత్రులు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. జులై 1న కాంగ్రెస్ అధిష్ఠానం రాజా వారింగ్‌ను పీసీసీ అధ్యక్షుడిగా కొనసాగిస్తూ, చన్నీని ప్రచార కమిటీ ఛైర్మన్‌గా నియమించింది. ఈ నిర్ణయంపై తీవ్ర అసంతృప్తితో ఉన్న చన్నీ వర్గం, వారింగ్‌ను తొలగించాల్సిందేనని బఘేల్ ముందు గట్టిగా డిమాండ్ చేసింది. సమావేశం అనంతరం భూపేష్ బఘేల్ మీడియాతో మాట్లాడుతూ.. పార్టీలో ఎలాంటి విభేదాలు లేవని, నేతలు తమ అభిప్రాయాలను తెలిపారని, వాటిని అధిష్ఠానం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. అయితే, భేటీ నుంచి బయటకు వచ్చిన నేతలు మాత్రం తమ డిమాండ్‌పై స్పష్టంగా ఉన్నామని తేల్చిచెప్పారు. ముఖ్యంగా, మాజీ డిప్యూటీ సీఎం రంధావా మాట్లాడుతూ.. సీఎం భగవంత్ మాన్‌ను ఎదుర్కోవడానికి బలమైన నాయకత్వం కావాలని, తమకు 'రాజీపడే నాయకుడు' వద్దని పరోక్షంగా వారింగ్‌ను ఉద్దేశించి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ విమర్శలపై రాజా వారింగ్ తీవ్రంగా స్పందించారు. "ఎవరా రాజీపడే నాయకుడు? నా పేరు చెప్పారా?" అని ప్రశ్నించారు. అంతేకాకుండా, పార్టీలోనే ఉంటూ కొందరు బీజేపీకి 'స్లీపర్ సెల్స్'గా పనిచేస్తున్నారని సొంత నేతలపైనే సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్‌ను వీడి వెళ్లిన పంజాబ్ బీజేపీ అధ్యక్షుడు సునీల్ జాఖర్‌ను 'ద్రోహి' అని విమర్శించారు. చన్నీ వర్గానికి చెందిన దాదాపు 92 మంది కీలక నేతలు ఈ సమావేశానికి హాజరుకావడంతో, ఇది వారింగ్‌కు వ్యతిరేకంగా జరిగిన శక్తి ప్రదర్శనగా రాజకీయ వర్గాలు భావిస్తున్నాయి. ఎన్నికల ముందు మొదలైన ఈ వర్గపోరు అధిష్ఠానానికి పెద్ద తలనొప్పిగా మారింది.

# విద్యార్థులకు సీఎం విజయ్ సత్కారం

మొదటిపేజీ తరువాయి – కార్యక్రమం జరగనుంది. విజయ్ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఈ అవార్డుల ప్రదానోత్సవం జరగడం ఇదే తొలిసారి. 2023లో టీవీకే పార్టీ ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించింది. ఇందులో భాగంగా ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల్లో చదివి, ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అగ్రస్థానంలో నిలిచిన మొదటి ముగ్గురు విద్యార్థులను ఎంపిక చేసి, వారికి బంగారు పతకాలు, ప్రశంసా పత్రాలు, ఇతర బహుమతులను అందజేస్తారు.

# పవన్ కల్యాణ్ ఆరోగ్యంపై ప్రకటన విడుదల చేసిన ముంబై ఆసుపత్రి

మొదటిపేజీ తరువాయి – కోకిలాబెన్ ధీరూభాయ్ అంబానీ ఆసుపత్రి యాజమాన్యం అధికారికంగా ఒక ప్రత్యేక హెల్త్ బులెటిన్‌ను విడుదల చేసింది. ఆయన కుడి భుజానికి జరిగిన శస్త్రచికిత్స విజయవంతమైందని, ప్రస్తుతం ఆయన ఆరోగ్యం నిలకడగా ఉందని, వేగంగా కోలుకుంటున్నారని స్పష్టం చేసింది. ఈ మేరకు ఆసుపత్రి ఆర్థోస్కోపీ అండ్ షోల్డర్ సర్వీస్ డైరెక్టర్, ప్రముఖ వైద్యుడు డాక్టర్ దిన్‌షా పార్దీవాలా ఆదివారం (జూలై 12) ఈ ప్రకటన జారీ చేశారు. వైద్య బులెటిన్ ప్రకారం, పవన్ కల్యాణ్ కుడి భుజంలోని 'రొటేటర్ కఫ్'కు తీవ్రమైన గాయమైంది. భుజంలోని సుప్రాస్పినేటస్, ఇన్‌ఫ్రాస్పినేటస్ అనే కండర బంధనాలు (టెండన్స్) అధికంగా చిరిగిపోవడంతో పాటు, గ్రేటర్ ట్యూబరోసిటీ ఎముక వద్ద ఫ్రాక్చర్ కూడా అయినట్లు నిర్ధారణ అయిందని వైద్యులు వివరించారు. ఈ గాయానికి జూలై 11న కోకిలాబెన్ ఆసుపత్రిలో విజయవంతంగా 'ఆర్థోస్కోపిక్ రిపేర్' సర్జరీ నిర్వహించినట్లు డాక్టర్ పార్దీవాలా పేర్కొన్నారు. కీ–హోల్ పద్ధతిలో జరిగిన ఈ ఆపరేషన్ ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రశాంతంగా ముగిసిందని, ప్రస్తుతం పవన్ కల్యాణ్ సౌకర్యంగా ఉన్నారని బులెటిన్‌లో తెలిపారు. శస్త్రచికిత్స అనంతరం ఆయన కొంతకాలం విశ్రాంతి తీసుకుంటారని, ఆ తర్వాత వైద్యుల పర్యవేక్షణలో ఒక పక్కా ప్రణాళికతో కూడిన 'షోల్డర్ రిహాబిలిటేషన్ ప్రోగ్రామ్' ఉంటుందని వెల్లడించారు. ఈ పునరావాస ప్రక్రియ ద్వారా రాబోయే నాలుగు నెలల్లో ఆయన భుజం పనితీరు తిరిగి పూర్తిగా సాధారణ స్థితికి వస్తుందని అంచనా వేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎంగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై అభిమానులు, జనసేన కార్యకర్తల్లో నెలకొన్న ఆందోళనకు ఈ అధికారిక ప్రకటనతో తెరపడినట్లయింది. ఆయన త్వరగా కోలుకోవాలని పలువురు రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.వస్తుందని అంచనా వేస్తున్నట్లు స్పష్టం చేశారు. ఏపీ డిప్యూటీ సీఎంగా కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితిపై అభిమానులు, జనసేన కార్యకర్తల్లో నెలకొన్న ఆందోళనకు ఈ అధికారిక ప్రకటనతో తెరపడినట్లయింది. ఆయన త్వరగా కోలుకోవాలని పలువురు రాజకీయ ప్రముఖులు, అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# వియత్నాం బోటు ప్రమాదం

మొదటిపేజీ తరువాయి – ముగ్గురి మృతదేహాలను స్వస్థలాలకు తరలించేందుకు తక్షణమే ఏర్పాట్లు చేయాలని సీఎం చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. వియత్నాం ప్రమాద బాధితులకు అందిస్తున్న సహాయంపై ఆయన నేడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. మృతుల కుటుంబాలకు అండగా నిలవాలని, తరలింపు ప్రక్రియను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. వియత్నాంలోని ఫు క్వోక్ ద్వీపం సమీపంలో ఈ ప్రమాదం జరిగింది. ఓ ప్రముఖ మొబైల్ ఫోన్ కంపెనీ తమ డిస్ట్రిబ్యూటర్ల కుటుంబాల కోసం ఏర్పాటు చేసిన విహారయాత్రలో ఈ విషాదం చోటుచేసుకుంది. పడవలో మొత్తం 32 మంది ప్రయాణిస్తుండగా, 15 మంది ప్రాణాలు కోల్పోయారు. వీరిలో ముగ్గురు ఆంధ్రప్రదేశ్‌కు చెందినవారు ఉన్నారు. ఇదే ప్రమాదంలో గాయపడిన గెల్లే కిశోర్ అనే మరో ఏపీ వ్యక్తి ప్రస్తుతం వియత్నాంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని, ఆయన ఆరోగ్యం క్రమంగా మెరుగుపడుతోందని అధికారులు సీఎంకు వివరించారు. మృతుల భౌతికకాయాలను వారి స్వస్థలాలకు తరలించేందుకు వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం ఒక ఏజెన్సీని నియమించిందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. మృతదేహాల అప్పగింత, తరలింపు ప్రక్రియ ఇప్పటికే ప్రారంభమైందని వివరించారు. ప్రమాదం నుంచి ప్రాణాలతో బయటపడిన వారిని ఆదివారం విమానాల్లో స్వస్థలాలకు పంపేందుకు ఏర్పాట్లు చేశామని, వారికి సంబంధిత మొబైల్ కంపెనీ విమాన టిక్కెట్లు సమకూర్చిందని వెల్లడించారు. బాధితులు సురక్షితంగా దేశానికి తిరిగి వచ్చే వరకు, మృతదేహాల తరలింపు పూర్తయ్యేంత వరకు అవసరమైన అన్ని సహాయక చర్యలు అందించాలని న్యూఢిల్లీలోని ఏపీ భవన్ అధికారులను సీఎం ఆదేశించారు. ఈ దుర్ఘటనపై ఏపీ ప్రభుత్వం వేగంగా స్పందించింది. ముఖ్యమంత్రి చంద్రబాబుతో పాటు మంత్రులు నారా లోకేశ్, వంగలపూడి అనిత పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నారు. సమాచారం అందిన వెంటనే మంత్రి లోకేశ్ వియత్నాంలోని భారత రాయబార కార్యాలయ అధికారులతో మాట్లాడి, సహాయక చర్యలు చేపట్టాలని కోరారు. సహాయక, పునరావాస కార్యక్రమాలను సమన్వయం చేసే బాధ్యతను రియల్ టైమ్ గవర్నెన్స్ సొసైటీ (ఆర్టీజీఎస్)కి అప్పగించారు. ఏపీ సచివాలయంలోని ఆర్టీజీఎస్ కమాండ్ కంట్రోల్ సెంటర్ 24 గంటలూ పరిస్థితిని పర్యవేక్షిస్తోంది. వియత్నాంలోని భారత రాయబార కార్యాలయం, ఏపీ భవన్, ఏపీఎన్ఆర్టీ సొసైటీలతో ఆర్టీజీఎస్ అధికారులు సమన్వయం చేసుకుంటూ బాధితుల కుటుంబాలకు సత్వర సహాయం అందేలా చూస్తున్నారు.

# పవన్ రెండో భుజానికి కూడా సమస్య ఉందని వైద్యులు చెప్పారు

మొదటిపేజీ తరువాయి – వచ్చింది కాదు, చాలా కాలంగా ఈ నొప్పితో బాధపడుతున్నారు. చివరకు ఇక్కడికి వచ్చి అత్యుత్తమ వైద్యుల చేత ఆపరేషన్ చేయించుకున్నారు. దాదాపు మూడున్నర గంటల పాటు ఈ ఆపరేషన్ జరిగింది" అని చంద్రబాబు తెలిపారు. ప్రస్తుతం పవన్ వేగంగా కోలుకుంటున్నారని, త్వరలోనే పూర్తి ఆరోగ్యవంతులవుతారనే విశ్వాసం ఉందని చెప్పారు. వైద్యుల సూచన మేరకు పవన్ కల్యాణ్‌కు మూడు వారాల పాటు పూర్తి విశ్రాంతి అవసరమని చంద్రబాబు పేర్కొన్నారు. ఆ తర్వాత ఫిజియోథెరపీ చేయించుకోవాల్సి ఉంటుందని వివరించారు. "పవన్ రెండో భుజానికి కూడా కొంచెం సమస్య ఉంది. దానికి ప్రస్తుతానికి ఫిజియోథెరపీ, వ్యాయామాలు చేయాలని వైద్యులు సూచించారు. ఆరు నెలల తర్వాత పరిస్థితిని సమీక్షించి, అవసరమైతే తదుపరి చర్యలు తీసుకుంటారు" అని చంద్రబాబు వెల్లడించారు.

**జాతీయ అంశాలపై స్పందన**

ఈ సందర్భంగా చంద్రబాబు పలు జాతీయ అంశాలపై కూడా మాట్లాడారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంపై ప్రశంసల వర్షం కురిపించారు. "ప్రధాని మోదీ వల్ల ప్రపంచవ్యాప్తంగా భారతదేశ గౌరవం పెరిగింది. ఆయన కేవలం భారతదేశంలోనే కాదు, ప్రపంచవ్యాప్తంగా గౌరవించబడే శక్తివంతమైన నాయకుడు. నేడు ప్రపంచ దేశాలన్నీ ఆర్థిక సమస్యలతో సతమతమవుతుంటే, భారతదేశం మాత్రం స్థిరంగా అధిక వృద్ధి రేటును సాధిస్తోంది. దీనికి కారణం మోదీ నాయకత్వమే. సరైన సమయంలో, సరైన ప్రదేశంలో, సరైన నాయకుడు ఉండటం వల్లే ఇది సాధ్యమవుతోంది. ఆయన నాయకత్వంలో 2047 నాటికి భారతదేశం అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందనే పూర్తి విశ్వాసం నాకుంది" అని చంద్రబాబు అన్నారు. వియత్నాం పడవ ప్రమాదంపై మాట్లాడుతూ.. అది చాలా దురదృష్టకరమైన సంఘటన అని, పరిస్థితిని నిశితంగా గమనిస్తున్నామని తెలిపారు. మృతదేహాలను వెనక్కి తీసుకువస్తున్నామని, అక్కడున్న వారిని సురక్షితంగా వెనక్కి పంపే ఏర్పాట్లు చేస్తున్నామని చెప్పారు. ఇక ఉత్తరప్రదేశ్ లో అయోధ్య ఘటనపై మాట్లాడుతూ.. ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని, విచారణ జరుగుతున్నందున కొంత సమయం వేచి చూడాలన్నారు. పశ్చిమ బెంగాల్‌లో యూసీసీ కమిటీ ఏర్పాటును స్వాగతిస్తూ.. ఒకప్పుడు 'బెంగాల్ ఈరోజు ఆలోచించింది, దేశం రేపు ఆలోచిస్తుంది' అనే వారని, మధ్యలో ఆగిపోయిన ఆలోచన ఇప్పుడు మళ్లీ మొదలైందని, బెంగాల్‌కు ఉజ్వల భవిష్యత్తు ఉందని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ గురించి అడిగిన ప్రశ్నకు, నాయకుల పనితీరును బట్టే ప్రజలు అంచనా వేస్తారని, సమస్యల్లో ఉన్న ప్రజలకు అండగా ఉన్నప్పుడే నాయకులకు విశ్వసనీయత లభిస్తుందని చంద్రబాబు పరోక్షంగా చురకలు అంటించారు. అనంతరం, పవన్ కల్యాణ్ ఆరోగ్య పరిస్థితికి సంబంధించిన వైద్యుల నివేదికను చంద్రబాబు మీడియాకు అందించారు.

# సీఎం రేవంత్‌పై లైవ్ డిబెట్‌లో అనుచిత వ్యాఖ్యలు

మొదటిపేజీ తరువాయి – వైసీపీ నేతను అరెస్టు చేసిన తెలంగాణ పోలీసులు! నివాసంలో తెలంగాణ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఇటీవలే ఓ టీవీ ఛానల్‌లో వైసీపీ అధికార ప్రతినిధి అయిన నాగార్జున యాదవ్.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేశాడు. తెలంగాణ సీఎం ఓ డెలివరీ బాయ్ అని.. ఎమ్మెల్యేకు కూడా పనికిరాని వాడ్ని డెలివరీ బాయ్‌తో పోలిస్తే జొమాటో డెలివరీ బాయ్‌కు అవమానం అని సంచలన కామెంట్స్ చేశారు. ఇప్పుడు అందుకు సంబంధించిన వీడియో ఇరు తెలుగు రాష్ట్రాల్లో హాట్ టాపిక్‌గా మారింది.

**నోటీసులు లేకుండానే అరెస్ట్?**

వైసీపీ అధికార ప్రతినిధి నాగార్జున యాదవ్ అరెస్ట్ తీవ్ర ఉత్కంఠ రేపింది. ఎలాంటి ముందస్తు నోటీసులు ఇవ్వకుండానే పోలీసులు ఆయనను నివాసం నుండి తీసుకువెళ్లారని అతని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు. తాము తెలంగాణ పోలీసులమంటూ కుటుంబ సభ్యులకు తెలిపిన సిబ్బంది.. ఈ అరెస్టుకు సంబంధించిన సమాచారాన్ని స్థానిక నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు అందిస్తామని చెప్పారు. అయితే ముందస్తు సమాచారం లేకపోవడంతో ఆయన కుటుంబ సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

**వివాదానికి కారణమైన 'లైవ్ డిబేట్'..**

ఇటీవల ఒక ప్రముఖ టీవీ ఛానెల్ నిర్వహించిన లైవ్ డిబేట్‌లో వైసీపీ పార్టీకి చెందిన అధికార ప్రతినిధి బాధ్యతలను వహిస్తున్న నాగార్జున యాదవ్.. సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి చేసిన వ్యక్తిగత దూషణలే ఈ అరెస్టుకు దారితీశాయి. డిబేట్‌లో నాగార్జున యాదవ్ మాట్లాడుతూ.. "సీఎం పదవిలో ఉన్న రేవంత్ రెడ్డిని అత్యంత చులకనగా చేస్తూ.. ఒక 'జొమాటో, స్విగ్గీ డెలివరీ బాయ్'తో పోల్చాడు. రేవంత్ రెడ్డికి ఒక ప్రభుత్వ జీవో(+ూ) చదవడం కూడా రాదని, కనీసం ఎమ్మెల్యేగా గెలవడానికి కూడా ఆయన పనికిరాడంటూ ఏకవచనంతో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. న్యూస్ ప్రజెంటర్ వారించినప్పటికీ వెనక్కి తగ్గని నాగార్జున యాదవ్.. తాను రేవంత్‌ను డెలివరీ బాయ్స్‌తో పోల్చడం ద్వారా ఆ డెలివరీ బాయ్స్‌ను అవమానించినట్లయిందంటూ వ్యంగ్యంగా వారికి క్షమాపణలు కూడా చెప్పారు. ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్ కావడంతో పాటు కాంగ్రెస్ శ్రేణుల్లో తీవ్ర ఆగ్రహాన్ని తెప్పించాయి. దాంతో తెలంగాణలో ఆయనపై కేసులు నమోదయ్యాయి.

**నెట్టింట భిన్నమైన చర్చ..**

వైసీపీ నేత అరెస్టుపై సోషల్ మీడియాలో నెటిజన్లు భిన్నంగా స్పందిస్తున్నారు. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రిని లైవ్ డిబేట్లలో ఇంత దారుణంగా కించపరచడం తగదని కొందరు అంటుంటే.. గతంలో వైఎస్ జగన్‌పై జరిగిన విమర్శలను, గతంలో కేసీఆర్‌పై రేవంత్ రెడ్డి చేసిన పాత వ్యాఖ్యలను మరికొందరు గుర్తుచేస్తున్నారు. ఏదేమైనా, ఇటీవల కాలంలో నేతల మధ్య రాజకీయ విమర్శలు దాటి వ్యక్తిగత దూషణలు హద్దులు మీరుతున్నాయని, వాక్ స్వాతంత్ర్యం పేరుతో సీఎం స్థానంలో ఉన్నవారిపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రజాస్వామ్యానికే ముప్పని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదు

మొదటిపేజీ తరువాయి – దమ్ముంటే నీళ్లు వదలాలని డిమాండ్ చేశారు. ఎన్?డీఎస్?ఏ నివేదికే ఆధారం అంటున్న ప్రభుత్వం దాని విశ్వాసనీయత ఏపాటిదో తెలుసుకోవాలని హితావు పలికారు. 31 నెలలుగా ముఖ్యమంత్రిగా పని చేసినా రేవంత్ రెడ్డికి ఇంకా విషయం పరిజ్ఞానం పెరగలేదన్నారు. మొన్నటి వరకు నిపుణులుగా భావించిన ఇంజనీర్లే నేడు కిలేడి వాళ్లుగా కనిపిస్తున్నారా అని హరీశ్ రావు ప్రశ్నించారు. రైతుల కోసం నీళ్లు అడిగితే సీఎం తమ రక్తం అడుగుతున్నారని అయినా సరే తమ రక్తం ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. రేవంత్ రెడ్డికి అవగాహన రాలేదు : నీళ్ల విషయంలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరిస్తానంటే ఊరుకునేది లేదని హరీశ్‌రావు హెచ్చరించారు. కన్నెపల్లి పంప్‌హౌస్ కటిక నొక్కమంటే విపక్షాల కంఠం నొక్కుతున్నారని విమర్శించారు. ప్రతిపక్షాల మీద ఉన్న శ్రద్ధ రైతుల పంటల మీద లేదన్నారు. మేడిగడ్డ మీద సీఎం రేవంత్‌రెడ్డి చెప్పేవన్నీ అవాస్తవాలని విమర్శించారు. సీఎంగా 31 నెలలు పూర్తయినా, కాళేశ్వరంపై రేవంత్ రెడ్డికి అవగాహన రాలేదని ఎద్దేవా చేశారు.

**కరవు సమస్యను జఠిలం చేయొద్దు :** నీళ్లు ఎత్తిపోయవచ్చని విశ్రాంత ఇంజినీర్లు చెప్తున్నారన్న హరీశ్‌రావు మేడిగడ్డ వద్ద కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని ఇంజినీర్లు చెప్పారని తెలిపారు. రూ.8.50 కోట్లతో కాపర్ డ్యామ్ నిర్మించి నీళ్లు ఎత్తిపోయవచ్చని, వాస్తవాలు మాట్లాడిన వారిని జైలులో పెడతానంటూ భయపెడుతున్నారని, ఎల్లంపల్లి ప్రాజెక్టు మీద హైదరాబాద్ సహా అనేక జిల్లాలు ఆధారపడ్డాయని పేర్కొన్నారు. ఎల్లంపల్లి మీద ఆధారపడి రామగుండం థర్మల్ విద్యుత్ కేంద్రం పని చేస్తోందని అన్నారు. రాజకీయాలకు పోయి కరవు సమస్యను జఠిలం చేయొద్దని సూచించారు.

**ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులు :** బీఆర్ఎస్ పదేళ్లలో కొత్తగా 48 లక్షల ఎకరాలకు నీళ్లు ఇచ్చిందని, మహబూబ్‌నగర్ జిల్లాలో 6 లక్షల ఎకరాలకు సాగునీరు ఇచ్చామని తెలిపారు. కల్వకుర్తికి నీళ్లు తెచ్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని గుర్తు చేశారు. 2014లో తెలంగాణ రాష్ట్రంలో ధాన్యం ఉత్పత్తి 68 లక్షల టన్నులు మాత్రమేనని, 2023 నాటికి ధాన్యం ఉత్పత్తి 2.60 లక్షల కోట్ల టన్నులకు పెరిగిందని వెల్లడించారు.

రాజ్‌కుమార్‌కు, సీఎంకు మధ్య తేడా లేదు : సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు హింసను ప్రేరేపించేలా ఉన్నాయని హరీశ్‌రావు తెలిపారు. హిట్లర్ తనకు ఆదర్శమని ఇప్పటికే రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. చెప్పేందుకు విషయం లేకనే రేవంత్ రెడ్డి బూతులకు దిగారని, జారుడుబండపై ఉన్నందునే రేవంత్ రెడ్డి ఫ్రస్ట్రేషన్‌లో మాట్లాడుతున్నారని అన్నారు. షాబాద్‌లో ఆరుగురిని హత్య చేసిన రాజ్‌కుమార్‌కు, సీఎంకు మధ్య తేడా లేదని విమర్శించారు. షాబాద్ ఘటనపై రేవంత్ రెడ్డి ఇప్పటికీ స్పందించలేదని, ప్రశ్నించిన వాళ్ల రక్తం పారిస్తానని సీఎం అంటున్నారని ఆరోపించారు.

# కళ్ల ముందే ఘోరం.. వియత్నాం బోటు ప్రమాదంపై ప్రత్యక్ష సాక్షుల కథనం

మొదటిపేజీతరువాయి–భయానక క్షణాలను గుర్తుచేసుకున్నారు. కళ్ల ముందే మృత్యువును చూశామని, అసలు ప్రమాదం ఎలా జరిగిందో వివరించారు. శనివారం మధ్యాహ్నం స్థానిక కాలమానం ప్రకారం 1:30 గంటల సమయంలో ఈ దుర్ఘటన జరిగింది. ఫు క్విక్ ద్వీపానికి సమీపంలోని ఓ చిన్న ద్వీపం నుంచి బయల్దేరిన 300–400 మీటర్ల దూరంలోనే స్పీడ్‌బోట్ బోల్తా పడింది. "ప్రమాదం జరిగినప్పుడు తామంతా ఫొటోలు తీసుకుంటున్నాం. స్పందించేలోపే అంతా జరిగిపోయింది. అందరం ప్రాణభయంతో కేకలు వేశాం" అని ప్రాణాలతో బయటపడ్డ గుంటూరుకు చెందిన ఆశిష్ కుమార్ తెలిపారు. సముద్రంలోకి కొంత దూరం వెళ్లాక ఒక్కసారిగా ఓ పెద్ద కెరటం బోటును బలంగా తాకిందని తమిళనాడుకు చెందిన మురుగరాజ్ అనే బాధితుడు వివరించారు. ఆ దెబ్బకు బోటు కుడివైపునకు పూర్తిగా ఒరిగిపోయింది. దీంతో ప్రయాణికులంతా ఒకరిపై ఒకరు పడిపోయారు. "బోటు వేగంగా మునిగిపోతుండటంతో ఎలాగోలా కిటికీలోంచి బయటపడి, బోటు రెయిలింగ్‌ను పట్టుకుని ప్రాణాలు కాపాడుకున్నాను" అని ఆయన తెలిపారు. భారీ కెరటాలు, బోటులో పరిమితికి మించి ప్రయాణికులు ఉండటం వల్లే క్షణాల్లో ఈ ఘోరం జరిగిందని మరో బాధితుడు నిర్మల్ కుమార్ అభిప్రాయపడ్డారు. ప్రమాద సమయంలో బోటులో 32 మంది భారతీయ పర్యాటకులు, నలుగురు స్థానిక సిబ్బందితో కలిపి మొత్తం 36 మంది ఉన్నారు. వీరిలో 21 మందిని సహాయక బృందాలు రక్షించాయి. ప్రమాదం జరిగిన 5 నిమిషాల్లోనే రెస్క్యూ బృందాలు అక్కడికి చేరుకున్నాయని బాధితులు తెలిపారు. మృతుల్లో 10 మంది తమిళనాడు, ముగ్గురు ఆంధ్రప్రదేశ్, ఇద్దరు కేరళకు చెందిన వారుగా గుర్తించారు. ప్రముఖ మొబైల్ ఫోన్ల సంస్థ 'లావా' తమ డీలర్లు, డిస్ట్రిబ్యూటర్ల కోసం ఈ ట్రిప్‌ను ఏర్పాటు చేసింది. సేల్స్ టార్గెట్లు పూర్తి చేసిన వారికి బహుమతిగా ఈ విహారయాత్రను ప్రకటించింది. వియత్నాంలోని ఫు క్విక్ ద్వీపం అందమైన బీచ్‌లకు, పగడపు దిబ్బలకు ప్రసిద్ధి చెందిన పర్యాటక ప్రాంతం. ఈ ఘటనపై లావా మొబైల్స్ సంస్థ స్పందించింది. వియత్నాంలోని భారత రాయబార కార్యాలయంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నామని తెలిపింది. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని, మృతదేహాలను వీలైనంత త్వరగా స్వదేశానికి తరలించేందుకు కృషి చేస్తున్నామని ప్రకటించింది. ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కేరళ రాష్ట్ర ప్రభుత్వాలు కూడా కేంద్రంతో సమన్వయం చేసుకుంటూ అవసరమైన చర్యలు తీసుకుంటున్నాయి.

TG/TEL/25/A3731
నిజం
దృష్టి తెలుగు న్యూస్
సోమవారం 13-07-2026

# జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలి

**1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారి తప్పనిసరిగా ఆల్బెండజోల్ మాత్ర తీసుకోవాలి**

**జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్**

హనుమకొండ( ప్రతినిధి), **జూలై 12 నిజం న్యూస్:** జిల్లావ్యాప్తంగా 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ సిబ్బంది, వైద్య సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమానికి సంబంధించి వైద్య, విద్య, మహిళా శిశు సంక్షేమ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించి అవసరమైన సూచనలు జారీ చేసినట్లు కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా మొత్తం 2,08,441 మంది పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ చేయనున్నట్లుతెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం 1--2 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు అర మాత్ర, 2 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల వారికి ఒక పూర్తి మాత్ర అందజేయనున్నట్లు తెలిపారు. ఆల్బెండజోల్ మాత్రలు పూర్తిగా సురక్షితమైనవని, వాటివల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని స్పష్టం చేశారు. పిల్లలను నులి పురుగుల బారిన పడకుండా కాపాడేందుకు ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వివరించారు. నులి పురుగుల సంక్రమణ వల్ల పిల్లల్లో రక్తహీనత, పోషకాహార లోపం, ఆకలి మందగించడం, కడుపు నొప్పి, మలబద్ధకం, వాంతులు వంటి ఆరోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందని తెలిపారు. అంతేకాకుండా చదువుపై ఏకాగ్రత తగ్గడం, తరచూ అనారోగ్యానికి గురికావడం వంటి సమస్యలు కూడా ఎదురవుతాయని తెలిపారు. నులి పురుగుల సంక్రమణను నివారించేందుకు భోజనం చేసే ముందు, మరుగుదొడ్డి ఉపయోగించిన తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కోవడం, ఎల్లప్పుడూ చెప్పులు ధరించడం, కూరగాయలు, ఆకుకూరలు, పండ్లను శుభ్రంగా కడిగి వినియోగించడం, వేడి వేడి మరియు పరిశుభ్రమైన ఆహారం తీసుకోవడం, సురక్షితమైన తాగునీటిని వినియోగించడం, బహిరంగ మలవిసర్జనకు దూరంగా ఉండడం వంటి పరిశుభ్రత అలవాట్లను ప్రతి ఒక్కరూ పాటించాలని జిల్లా కలెక్టర్ సూచించారు. జిల్లాలోని 1 నుంచి 19 సంవత్సరాల వయస్సు గల ప్రతి చిన్నారి ఆల్బెండజోల్ మాత్రను తప్పనిసరిగా తీసుకునేలా తల్లిదండ్రులు సహకరించి,



జాతీయ నులి పురుగుల నిర్మూలన దినోత్సవాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయ్ విజ్ఞప్తి చేశారు.

# జిల్లా డిఎంహెచ్వో ఆలూరు మండలంలో సుడిగాలి పర్యటన

**వైద్యులు, సిబ్బంది సమయపాలన పాటించకుంటే చర్యలే...**

**జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ రాజశ్రీ వెల్లడి...**

ఆర్మూర్ మండల **జూలై 12 నిజం న్యూస్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ నియోజకవర్గం లోని ఆలూరు మండలంలోని జయరాం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి, జిల్లా డి. ఎం. హెచ్. వో. రాజశ్రీ ఆదివారం రోజున ఆకస్మికంగా సందర్శించి ఆస్పత్రిని పరిశీలించారు. ఆస్పత్రిలో అందిస్తున్న వైద్య సేవలు, రికార్డులు, పలు రిజిస్టర్లు, మందుల నిల్వలు, ఓ ఆర్ ఎస్ ఎస్ పాకెట్ల లభ్యతపై క్షుణంగా పరిశీలించారు. ప్రతి బుధవారం నిర్వహించే సాధారణ ఇమ్యునైజేషన్ కారం కార్యక్రమం పై వైద్య సిబ్బందిని వివరాలు అడిగి తెలుసుకున్నారు. గ్రామంలోని గర్భిణీలు, బాలింతలు, చిన్నారులకు ప్రభుత్వం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం వ్యాధి నిరోధక టీకాలు ఎలాంటి అంతరాయం లేకుండా అందించాలని సూచించారు. ఆసుపత్రికి వచ్చే ఏ ఒక్కరు కూడా టీకలకు దూరం కాకుండా ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు



నాణ్యమైన, సకాలంలో వైద్య సేవలు అందించడం ప్రభుత్వ వైద్యుల, సిబ్బంది యొక్క ప్రధాన బాధ్యత అని తెలియజేశారు. వైద్యులు, వైద్య సిబ్బంది తప్పనిసరిగా సమయపాలన పాటించాలని, వైద్యులకు సరైన చికిత్సలు చేయాలని, నిర్లక్ష్యం వహిస్తే శాఖ పరమైన చర్యలు చేపడుతామని హెచ్చరించారు. సబ్ సెంటర్లలో పనితీరును నిరంతరం పర్యవేక్షించాలని డి ఎం హెచ్ ఓ రాజశ్రీ ఆదేశించారు. ఆస్పత్రికి వచ్చే ప్రతి రోగికి వైద్య సేవలు అందించాలన్నారు. ఈ సందర్భంగా వైద్యాధికారి, ఆరోగ్య సిబ్బంది, ఏఎన్ఎంలు, ఆశ వర్కర్లు పాల్గొన్నారు. అనంతరం మండల కేంద్రమైన ఆలూరు గ్రామంలో జరుగుతున్న సర్వే పనితీరును జిల్లా డిఎంహెచ్వో రాజశ్రీ తో పాటు, స్థానిక తాసిల్దార్ రమేష్, సబ్ యూనిట్ అధికారి సాయన్న సందర్శించి సర్ కార్యక్రమాన్ని పరిశీలించారు. సర్ సర్వేలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకుండా సక్రమంగా విధులు నిర్వర్తించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ అధికారులు, బి ఎల్ వో లు, బి ఎల్ ఏ లు, తదితరులు, పాల్గొన్నారు.

# మాదక ద్రవ్యాల నిర్మూలనకు సమాజమంతా కదలిరావాలి: మంత్రి కొండా సురేఖ

**నిజం న్యూస్ హనుమకొండ, జూలై 12:** మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ పిలుపునిచ్చారు. యువతను మత్తు పదార్థాల బారిన పడకుండా కాపాడేందుకు అవగాహన కార్యక్రమాలు అత్యంత అవసరమని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణ స్టేట్ జర్నలిస్ట్స్ యూనియన్ (టీఎస్‌జేయూ) హనుమకొండ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 23న నిర్వహించనున్న 'సే నో టు డ్రగ్స్' 2కే అవగాహన ర్యాలీ పోస్టర్‌ను మంత్రి కొండా సురేఖ ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, మాదక ద్రవ్యాల వినియోగం యువత జీవితాలను నాశనం చేయడమే కాకుండా కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతోందన్నారు. డ్రగ్స్ రహిత సమాజ నిర్మాణంలో ప్రభుత్వంతో పాటు స్వచ్ఛంద సంస్థలు, మీడియా, విద్యాసంస్థలు, ప్రజలు భాగస్వాములు కావాలని సూచించారు. సామాజిక బాధ్యతతో టీఎస్‌జేయూ చేపడుతున్న ఈ కార్యక్రమాన్ని అభినందిస్తూ, ర్యాలీ విజయవంతం కావాలని ఆకాంక్షించారు. టీఎస్‌జేయూ రాష్ట్ర అధ్యక్షులు నారగోని పురుషోత్తం మాట్లాడుతూ, మాదక ద్రవ్యాలపై నిరంతర అవగాహన ద్వారానే యువతను రక్షించగలమన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోకల అనిల్ కుమార్ మాట్లాడుతూ,



సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు జర్నలిస్టులు తమ వంతు బాధ్యత నిర్వర్తిస్తారని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్, జిల్లా ప్రధాన కార్యదర్శి హరికృష్ణ, జిల్లా కోశాధికారి సల్మాన్ ఖాన్ మాట్లాడుతూ, జూలై 23న నిర్వహించే 2కే ర్యాలీలో విద్యార్థులు, యువత, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, జర్నలిస్టులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్‌జేయూ రాష్ట్ర, జిల్లా నాయకులు వేణు , నగేష్ గౌడ్ , నరేష్ గౌడ్ , వరంగల్ జిల్లా కమిటీ ఈద శ్రీనాథ్ ,నాగపురి అవినాష్ , కౌడగాని మోహన్ రావు ,తదితరులు పాల్గొన్నారు.

## డ్రీమ్ వ్యూ కాలనీలో పాదయాత్ర నిర్వహించిన బండి రమేష్





**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూలై 12:** ఆదివారం జూలై 12, 2026న కూకట్‌పల్లి నియోజకవర్గం కేపీహెచ్‌బీ కాలనీ వసంతనగర్ డివిజన్ పరిధిలోని డ్రీమ్ వ్యూ కాలనీలో కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ పాదయాత్ర నిర్వహించారు. ఈ పాదయాత్రలో కాలనీ వాసులు పెద్ద ఎత్తున పాల్గొని తమ సమస్యలను బండి రమేష్ దృష్టికి తీసుకువచ్చారు. కాలనీలో సీసీ రోడ్లు, సెంట్రల్ లైన్ డ్రైనేజీ వ్యవస్థ, మంచినీటి సరఫరా, వీధి దీపాలు, పార్కుల అభివృద్ధి తదితర సమస్యలపై స్థానికులు వినతిపత్రం అందజేశారు. దీనిపై స్పందించిన బండి రమేష్ మాట్లాడుతూ, ప్రజల సమస్యల పరిష్కారమే తన ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటికే కాలనీలోని పార్కుల అభివృద్ధి కోసం లక్షల రూపాయల నిధులు మంజూరై పనులు కొనసాగుతున్నాయని తెలిపారు. అలాగే సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ అభివృద్ధి, మంచినీటి సరఫరా మెరుగుదల, వీధి దీపాల ఏర్పాటు వంటి సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసి వీలైనంత త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని అన్నారు.

## శేరిలింగంపల్లి నియోజకవర్గం లో బిఎల్ఓ లతో బిఆర్ఎస్ సమీక్ష సమావేశంలో పాల్గొన్న కూకట్పల్లి ఎమ్మెల్యే: మాధవరం కృష్ణారావు

**నిజం న్యూస్ శేరిలింగంపల్లి ప్రతినిధి, జూలై 12:** ఆదివారం కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు శేరిలింగంపల్లి నియోజకవర్గం లోని ఆల్విన్ కాలనీ, మియాపూర్ , హఫీజ్ పేట డివిజన్లకు సంబంధించి ఎస్. ఐ. ఆర్ ఓటర్ నమోదు ప్రక్రియపై దీూా లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.. ప్రతి పౌరుని ఓటు హక్కును కాపాడాల్సిన బాధ్యత మనపై ఉందని ఏమైనా సందేహాలు ఉన్న ఎడల వారికి అందుబాటులో ఉండి నివృత్తి చేయాల్సిన బాధ్యత తీసుకోవాలని.. ఎవరైనా ఓటు నమోదు కోసం ఆఫీసర్లు వారి ఇంటికి వెళ్ళినప్పుడు వారు అందుబాటులో లేని ఎడల తిరిగి మళ్లీ వారికి సంప్రదించి వారి ఓటు హక్కును కూడా కాపాడాల్సిన బాధ్యత చూసుకోవాలని ఈ సందర్భంగా ఆయన సూచించారు.. ఏమైనా ఇబ్బంది ఉన్న ఎడల తన ను నేరుగా సంప్రదించవచ్చని బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు ఎప్పుడూ అందుబాటులోనే ఉంటారని సూచించారు.. ఈ కార్యక్రమంలో శేర్లింగంపల్లి నియోజకవర్గం నాయకులు దీూా లుపాల్గొన్నారు.



## అల్లాపూర్ డివిజన్‌లో SIR అవగాహన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న బండి రమేష్



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూలై 12:** కూకట్‌పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్, టీపీసీసీ ఉపాధ్యక్షులు, తెలంగాణ కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్ అల్లాపూర్ డివిజన్ పరిధిలోని ప్రణీత్ నగర్, నెహ్రూ నగర్లో వాజిద్ పాషా లక్ష్మణ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ూ×= అవగాహన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్ల, ూ×= ప్రక్రియను ప్రతి కాంగ్రెస్ నాయకుడు, దీూా మరియు కార్యకర్త బాధ్యతగా తీసుకొని ప్రతి అర్హులైన ఓటరు పేరు ఓటరు జాబితాలో ఉండేలా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికల సంఘం మార్గదర్శకాలను ప్రజలకు వివరించి, ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, తొలగింపుల విషయంలో అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు ప్రతి బూత్‌లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలతో మమేకమై ఓటర్ల హక్కులను పరిరక్షించే దిశగా పనిచేయాలని, ూ×= కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తూము వేణు, నరసింహ, దినేష్, రేష్మ, బర్కత్ అలీ, వినోద్ బాబు, మోహిత్ తదితర కాంగ్రెస్ నాయకులు, దీూాలు, యూత్ కాంగ్రెస్, చీూఖ× నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## చిరుత కళేబరానికి పోస్ట్ మార్టం నిర్వహించిన కమ్మర్పల్లి రేంజ్ ఫారెస్ట్ అధికారులు







మెండోరా మండల **జూలై 12 స్ఫూర్తి న్యూస్:** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం కమ్మర్పల్లి ఫారెస్ట్ రేంజ్ పరిధిలో భీంగల్ మండలం కారేపల్లి ప్రాంతంలో చిరుత కళేబరం లభ్యమయింది. గొర్రెను చంపిందని గొర్రెల కాపరి చిరుతకు విషం పెట్టి చంపినట్లు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. చిరుత యొక్క కలైబరాన్ని అడవిలో పూడ్చిపెట్టిన కొందరు నిందితులను ఫారెస్ట్ అధికారులు ఎట్టకేలకు అదుపులోకి తీసుకున్న టాస్క్ ఫోర్స్, అటవీ అధికారులు. తాళ్లపల్లి,దేవక్కపేట్ గ్రామాల్లో డాగ్ స్క్వాడ్ తో వెతుకుతున్న అధికారులు. చివరకు చిరుత అవశేషాలు అధికారులు స్వాధీనం చేసుకున్నారు. వన్యప్రాణుల చట్టం కింద కేసు నమోదు చేసి, కూర్చున్న ప్రదేశాన్ని పరిశీలించిన జిల్లా డివిజన్ ఫారెస్ట్ అధికారి. కమ్మర్పల్లి అడవి శాఖ కార్యాలయంలో చిరుత కళేబరానికి పోస్టుమార్టం నిర్వహించిన అధికారులు. రేపు నిందితులను ప్రవేశపెడతామని అధికారులు తెలిపారు.

## పాడి పంటలు పుష్కలంగా పండాలి- ప్రతి ఒక్కరు పిల్ల పాపలతో చల్లగా ఉండాలి

**వేములవాడ, కొండగట్టు లో సకుటుంబ సపరివారంగా దైవదర్శనం చేసుకున్న ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్...**



ఆర్మూర్ మండల **జూలై 12 స్ఫూర్తి న్యూస్:** నిజామాబాద్ జిల్లా ఆర్మూర్ డివిజన్ పరిధిలోని ఆర్మూర్,బాల్కొండ నియోజకవర్గంలోని ఆయా గ్రామాల ప్రజలు పిల్లాపాపలతో ఆయురారోగ్యాలతో చల్లగా ఉండాలని, వర్షాలు పుష్కలంగా కురవాలని, పంటలు సమృద్ధిగా పండాలని సిరిసిల్ల, వేములవాడ జిల్లాలో గల వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి వారిని, జగిత్యాల జిల్లా మల్యాల మండలం కొండగట్టు దేవస్థానం పై ఆదివారం రోజున ఈ ఆర్ ఫౌండేషన్ చైర్మన్, ప్రముఖ చార్టెడ్ అకౌంటెంట్ ఈరవత్రి రాజశేఖర్ సకుటుంబ సపరివారంగా ఆయా దేవాలయాలకు తరలివెళ్లి పుణ్య స్థానాలు ఆచరించి, శ్రీ స్వామి వార్లను దర్శించుకొని ప్రత్యేక పూజలు జరిపి, ఆది దేవతలను వేడుకున్నారు. ఈ ప్రత్యేక దైవదర్శనం పూజా కార్యక్రమాల్లో రాజశేఖర్ సతీమణి సునీతమ్మ, కూతురు చిట్టెమ్మ, కుమారుడు సిద్ధార్థ, అలియాస్ రాయుడు, సోదరుడు సలాక జీవన్, సకుటుంబ సభ్యులు ఆయా ఆలయాల్లో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



**నిజం న్యూస్ కుత్బుల్లాపూర్ ప్రతినిధి, జూలై 12:** కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని పేట బషీరాబాద్ (అంగడిపేట్) లో నిర్వహిస్తున్న బొడ్రాయి ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి దర్శించుకోవడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ బొడ్రాయి ఆ అమ్మ వారి ఆశీస్సుల తో ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం కమిటీ సభ్యులు శాలువాతో సత్కరించి స్వామివారి ప్రసాదాలు అందజేశారు... ఈ కార్యక్రమంలో ఆర్ నరసింహ గౌడ్, ఆర్ మల్లేష్ గౌడ్, సంతోష్ గౌడ్, శ్రీధర్ గౌడ్, బాలప్ప,పులి సందీప్ గౌడ్, సురేష్, ఎం సందీప్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు భక్తులు పాల్గొన్నారు.

## మోతి నగర్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షురాలు శోభారాజన్ 75వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహణ


**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూలై 12:** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మోతి నగర్ డివిజన్ బీజేపీ ఉపాధ్యక్షురాలు, సీనియర్ నాయకురాలు శోభారాజన్ 75వ జన్మదిన వేడుకలు వారి స్వగృహంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై శోభారాజన్ ని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వడ్డేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ, 75 ఏళ్ల వయస్సులోనూ యువతరంతో సమానమైన ఉత్సాహంతో భారతీయ జనతా పార్టీకి సేవలందిస్తున్న శోభారాజన్ అందరికీ ఆదర్శప్రాయులని అన్నారు. పార్టీ పట్ల ఆమెకు ఉన్న అంకితభావం, కార్యకర్తలతో కలిసిమెలిసి పనిచేసే తీరు ప్రశంసనీయమని పేర్కొన్నారు. అలాగే భగవంతుడు శోభారాజన్ కి మరిన్ని ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని ఆకాంక్షిస్తూ, పార్టీకి సేవలందిస్తున్న ప్రతి కార్యకర్త ఆమెను ఆదర్శంగా తీసుకుని ప్రజాసేవలో ముందుండాలని సూచించారు. అనంతరం శోభారాజన్ కి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో మోతి నగర్ డివిజన్ అధ్యక్షులు ఎర్ర స్వామి స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు కుటుంబ సభ్యులు పాల్గొని శోభారాజన్ కి శుభాకాంక్షలు తెలియజేశారు.





## గాయత్రి నగర్ డివిజన్‌లో ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతం

**ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు**



**నిజం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి, జూలై 12:** కూకట్‌పల్లి నియోజకవర్గంలోని గాయత్రి నగర్ డివిజన్ పరిధిలో తులసి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు అంకిత్ సింగ్ ఠాకూర్ ఆధ్వర్యంలో మెడికవర్ హాస్పిటల్స్ వైద్య బృందం సహకారంతో నిర్వహించిన ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర బీజేపీ సీనియర్ నాయకులు వడ్డేపల్లి రాజేశ్వరరావు శిబిరాన్ని సందర్శించి వైద్యుల ద్వారా అందిస్తున్న సేవలను పరిశీలించారు. అనంతరం ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ, ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలు ప్రజలకు ఎంతో ఉపయోగకరమని, ఆరోగ్య పరీక్షలను నిర్లక్ష్యం చేయకుండా ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు. ప్రజల సంక్షేమం కోసం సేవాభావంతో ముందుకు వస్తున్న నిర్వాహకులను, వైద్య బృందాన్ని ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఓబీసీ మోర్చా నాయకులు పులిగోళ్ల శ్రీనివాస్ యాదవ్, అల్లాపూర్ డివిజన్ మాజీ అధ్యక్షులు విజయ్, డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తులసి నగర్ సంక్షేమ సంఘం సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

